నమస్తే తెలంగాణ

09/01/2023

# కష్టపడే యువతకు ఉపాధి అవకాశాలు

- హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి
- ఏవీ కాలేజీలో ఘనంగా సంక్రాంతి సంబురాలు

ముషీరాబాద్, జనవరి 8: ప్రపంచ తెలుగు సమాఖ్య హైదరాబాద్ ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం దోమలగూడ ఏవీ కాలేజీలో సంక్రాంతి సంబురాలు ఘనంగా జరిగాయి. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు సంకీర్తనలు, పల్లె పాటలు, ముగ్గుల పోటీలు సందడిగా సాగాయి. పలువురు యువతులు, మహిళలు పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి ఆటపాటలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సంక్రాంతి సంబురాలను ప్రారంభించారు. అనంతరం నాయకత్వ లక్షణాలు-పోరాట పటిమ అనే అంశంపై ప్రసంగించారు. దేశంలో కష్టపడే యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, నిజాయితీగా కష్టపడితే ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని అన్నారు. సమస్యలు వచ్చినప్పుడు బెదిరిపోకుండా మొక్కవోని దీక్షతో ముందుకు సాగితేనే విజయ తీరాలను చేరుకుంటారని చెప్పారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితుడు అద్దంకి శ్రీనివాస్, ప్రపంచ తెలుగు సమాఖ్య అధ్యక్షురాలు డాక్టర్ వీఎల్ ఇందిరాదత్తు, ఎస్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి సంబురాల్లో భాగంగా గంగిరెద్దు విన్యాసాన్ని తిలకిస్తున్న ఎన్వీఎస్ రెడ్డి